# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ప్రీమియర్ లీగ్ సీజన్ 7 పోటీలు

**హాజరైన ఎస్పీ రంజన్ రతన్‌కుమార్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, అలంపూర్ బిఆర్‌ఎస్ యువజన నాయకులు ఆర్. కిశోర్ అయిజ జడ్పీటిసి పుష్ప నరసింహారెడ్డి**

**గద్వాల టౌన్,జనవరి 05 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల కేంద్రంలో ప్రీమియర్ లీగ్ సీజన్ 7 పోటీలకు అలంపూర్ బిఆర్ఎస్ నాయకులు ఆర్. కిశోర్ హాజరయ్యారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మైదాన కమిటి ఆధ్వర్యంలో క్రీడాకారులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. క్రీడాకారులు కావాల్సిన అన్ని అవసరాలను దగ్గరుండి చూసుకోవాల్సిందిగా కమిటి సభ్యులను ఆదేశించారు. పట్టణ పరిసర ప్రాంత యువతను క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని కమిటికి సూచించారు. క్రీడలను ప్రోత్సహించేందుకు నా నుండి ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. డిసి కైట్స్ టీంకు డ్రెస్ కోడ్ స్పాన్సర్ చేశారు. కార్యక్రమంలో ఏలియాజర్, ఆనంద్, దగ్గుపాటి తిరుమల్, ప్రభాకర్, పెద్ద ఈశ్వర్. మునీశ్వర్, వేణు, నవీన్, రాముడు, భాస్కర్, కార్తీక్, పురుషోత్తం, విజయ్, సంపత్, సురేష్, ఇసాక్, రాజు, హిజ్రాయిల్, శాంసన్, సిమన్, రాందాస్, భాషా, తరుణ్, ఆనంద్, ఆశీర్వాదం, యోహాను, భాస్కర్, కిశోర్, అన్న యువసైన్యం సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





ప్రీమియర్ లీగ్ సీజన్‌కు హాజరైన ఎస్పీ, ప్రజాప్రతినిధులు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ



**కల్వకుర్తి, జనవరి 05, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండల కేంద్రాని కి చెందిన ఎ.కృష్ణయ్యకు మంజూరైన రూ.15వేలు, వెల్దండ మండ లానికి చెందిన వెంకటయ్యగౌడ్‌కు మంజూరైన రూ. 28వేలు, కడ్తాల్ మండలం రావిచేడు గ్రామానికి చెందిన గోపాల్‌కు మంజూరైన రూ. 60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి అంటే ఇంతకు ముందు ఎవ్వరికి తెలియదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సీఎం సహాయనిధి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కొంత ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. అదే విధంగా కడ్తాల్ మండలం రావిచేడు, తలకొండపల్లి మండలం మెదక్‌పల్లి నాయకులు, ఎంపీపీలు ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 05, ప్రభాతవార్త:** అనారోగ్య రీత్య మెరుగైన వైద్యం పొందలేని వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన గొడుగు శ్రావణికి మంజూరైన రూ.19వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంపీ పోతుగంటి రాములు క్యాంప్ కార్యాలయంలో గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అపన్నహస్తంలా నిలిచిందన్నారు. వైద్యం పొంది ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా పేద వారికి సీఎం సహాయ నిధి ఎంతో పారదర్శకంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్, నాయకులు రుక్మోద్దిన్, సురేష్‌గౌడ్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌ను అభినందించిన మాజీ ఎంపి, ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్

**ఇటిక్యాల,జనవరి 05 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలానికి చెందిన మాజీ బిసి కమిషన్ సభ్యుడు డా. ఆంజనేయగౌడ్‌ను ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, ఎమ్మెల్యే అబ్రహం, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యలు కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ డా. ఆంజనేయగౌడ్‌కు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ, పర్యాటక, సాంస్కృతి శాఖల ఛైర్మన్‌గా ఎంపిక చేయడంతో హైదరాబాద్‌లోని ఆయన తన కార్యాలయంలో గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, అబ్రహాం, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, అలంపూర్ జోగులాంబ ఆలయం మాజీ ఛైర్మన్ రవిప్రకాష్‌గౌడ్, జైనడిగడ్డ యువత సభ్యులు తదితరులు కలిసి అభినందించారు.





## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి05 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి సోదరుడు శ్రీధర్‌రెడ్డి భార్య ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పోతుల సరళ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ గురువారం మధ్యాహ్నం పట్టణంలోని నాగేంద్రనగర్‌లో ఉన్న వారి ఇంటికి వెళ్లి నివాళుర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంతిమ యాత్రలో పాల్గొని పాడెమోశారు.



మృతురాలి కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న మంత్రి

# దళితబంధు పథకం దేశానికి ఆదర్శం..!

## దళితుల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు కెసిఆర్

**కెటిదొడ్డి,జనవరి 05 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గంలో కెటిదొడ్డి మండల పరిధిలోని గువ్వలదిన్నె గ్రామానికి చెందిన నర్సింహులుకు దళితబంధు లబ్దిదారులకు రూ.10 లక్షల వ్యయంతో గేదెలు మంజూరు చేయడం జరిగింది. యూనిట్‌ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యేకు లబ్దిదారులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ దళితుల కోసం దళితబంధు ప్రవేశపెట్టడం జరిగింది. దళితులను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే గత ప్రభుత్వాలు ఉపయోగించుకున్నారు, వారికి ఎలాంటి పథకాన్ని ప్రవేశపెట్టలేదు, అభివృద్ధి కొరకు ఎలాంటి కృషి చేయలేదని అన్నారు. ప్రపంచంలో ఏ ప్రధానమంత్రికి, ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కెసిఆర్‌కు రావడం జరిగిందని దళితులను కూడా ఆర్థికంగా ఎదగాలని దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టి దళితులు ఆర్థికంగా ఎదగాలని దళితులు కూడా నలుగురికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని దళితులు గతంలో ఓట్లువేసే యంత్రాలుగా ఉపయోగించుకున్నారు తప్ప వారికి ఏమాత్రం ఆర్థికంగా సంంధించిన పథకాలను గాని ప్రయోజనాలు గాని పెట్టలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ దళితుల కోసం ప్రత్యేకంగా దళితబంధు, అదేవిధంగా ఎస్సీ కార్పోరేషన్ ద్వారా దళితుల మహిళలకు కుట్టుమిషన్లు, కుటీర పరిశ్రమలకు చిరు వ్యాపారస్తులకు సంబంధించి రూ. 50 వేల వ్యయం గల పరికరాలను అందజేస్తూ వారికి అన్ని విధాలుగా అండగా నిలిచే నాయకుడు సీఎం కెసిఆర్ అని పేర్కొన్నారు. దళితులు కూడా ఆత్మస్థైర్యంతో బతికేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అన్ని విధాలుగా అండగా నిలిచిన నాయకుడు సీఎం కెసిఆర్ అన్నారు. దళితబంధు ద్వారా ప్రతి ఒక్క దళిత బిడ్డ అభివృద్ధి చెందాలని ఆర్థికంగా ఎదగాలని అన్నది ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి మనోరమ, జడ్పీటిసి రాజశేఖర్, సర్పంచ్ మహాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, సర్పంచ్ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గోపాల్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, భాస్కర్, యుగందర్‌గౌడ్, కురుమన్న, వెంకన్నగౌడ్, నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



నూతన రేషన్ షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

### నూతన రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల పరిధిలోని గువ్వలదిన్నె గ్రామంలో నూతన రేషన్ షాపును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రేషన్‌షాపు డీలర్ వెంకటేష్ దంపతులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి మనోరమ, జడ్పీటిసి రాజశేఖర్, సర్పంచ్ మహాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



## జడ్చర్లకు స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డు

**మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నుంచి అందుకున్న కమిషనర్**

మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి5,ప్రభాతవార్తః జడ్చర్లకు స్వచ్ఛ్ సర్వేక్షణ్ దక్కింది. ఈమేరకు మలమూత్ర విసర్జన రహిత మున్సిపాలిటీగా జడ్చర్లకు అవార్డు ప్రకటించడంతో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా కమిషనర్ షేక్ మహ్మద్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఓడీఎఫ్(ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ) ప్లస్ ప్లస్ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని కమిషనర్ తెలిపారు.



## మన్నె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ కవిత పరామర్శ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి5,ప్రభాతవార్త:** గత నెల ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు, టీటీడీ బోర్డు సభ్యుడు మన్నె జీవన్‌రెడ్డి తండ్రి మన్నె వెంకట్రాంరెడ్డి మృతిచెందగా గురువారం ఎమ్మెల్సీ కవిత వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈమేరకు హైదరాబాద్‌లోని మన్నె జీవన్‌రెడ్డి ఇంటికి చేరుకొని ఎస్ఎస్ఎన్ అధినేత సత్యనారాయణరెడ్డి, ఎంపీని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. మన్నె వెంకట్రాంరెడ్డి చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

# తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్‌ను అభినందించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



చైర్మన్‌ను అభినందిస్తున్న మంత్రి



కవితతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్‌బ్యూరో,జనవరి05 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్‌గా డా.ఇ. ఆంజనేయగౌడ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ క్రీడాకారులకు 2 శాతం రిజర్వేషన్లు అందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులకు నగదు పురస్కారాలను గణనీయంగా పెంచామని తెలిపారు. నిజామాబాద్ బిడ్డ నిక్కత్ జరీన్, షూటింగ్ క్రీడాకారిణి ఇషాసింగ్‌లకు ఒక్కొక్కరికి రూ. 2 కోట్ల చొప్పున నగదు పురస్కారాన్ని అందజేశామని అన్నారు. అదేవిధంగా బంజారా హిల్స్‌లో ఇంటి జాగాలను కేటాయించామని తెలిపారు. ప్రభుత్వానికి చైర్మన్‌లు మంచిపేరు తేవాలని కోరారు. క్రీడా పాలసీని త్వరలో ప్రవేశపెట్టబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, ఆంజనేయగౌడ్‌ను శాట్స్ చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు సీఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపి రాములు, ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, బండప్రకాష్, ప్రభుత్వ విప్ బాల్కసుమన్, ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రా వతి, మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు, బిసి కమిషన్ సభ్యులు కిశోర్, ప్రభుత్వ కార్పోరేషన్ చైర్మన్‌లు డా.ఆయాచితం శ్రీధర్, జూలూరి గౌరీశంకర్, సాయిచంద్, రాజీవ్‌సాగర్, వాసుదేవరెడ్డి, సతీష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బాలరాజు యాదవ్, బండారి భాస్కర్ ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన పెద్దమందడి కేజీబీవీ విద్యార్థినులు..

**పెద్దమందడి,జనవరి 05 ప్రభాతవార్త:** పెద్దమందడి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఆంగ్ల పదజాల పోటీల్లో భాగంగా రాష్ట్రస్థాయి కి ఎన్నికయ్యారు. వనపర్తి క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జిల్లాస్థాయి క్లాస్‌మేట్ క్లబ్ ఆంగ్ల పదజాల పోటీల్లో జిల్లా వ్యాప్తంగా మాడల్ స్కూల్, హైస్కూల్, కస్తూర్బా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పెద్దమందడి కస్తూర్బా పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని కావేరి, 7వ తరగతి డి.శ్రావణి, 6వ తగరతి కి చెందిన ఎం.గాయిత్రి లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు, వనపర్తి మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ ఎన్నికైన విద్యార్థులను అభినందించి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.



విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్



రాష్ట్ర పోటీలకు ఎంపికైన పెద్దమందడి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు

## కేజీ వీల్స్‌తో ట్రాక్టర్లు రోడ్డుమీదకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..

**వనపర్తి జిల్లా ఎస్పీ అపూర్వరావు...**

**వనపర్తి క్రైమ్,జనవరి 05 ప్రభాతవార్త:** వరి పంట సాగుకోసం రైతులు రోడ్లపైకి ట్రాక్టర్లు కేజీ వీల్స్‌తో బీటీ, సీసీ రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అపూర్వరావు ట్రాక్టర్ల యజమానులను హెచ్చరించారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లని ఏర్పాటు చేస్తే రొందరు ట్రాక్టర్ యజమానులు పొలాలలో పనులు చేయడానికి కేజీ వీల్స్ ను రోడ్లపై ఉపయోగించడం వలన రోడ్లు ధ్వంసం అవుతున్నాయని కాబట్టి ట్రాక్టర్ల యాజమానులు, రైతులు తమ ట్రాక్టర్ ట్రాలీతో కేజీ వీల్స్ ను వ్యవసాయం పొలాల దగ్గరకు నేరుగా తీసుకెళ్లి బిగించుకొని తమ పనులు పూర్తి చేసుకోని తిరిగి అదే విధంగా తమ పనిముట్లను ఇళ్లకు చేర్చుకోవాలని సూచించారు. కేజీ వీల్స్, ఇతర ఇనుప రాడ్లతో కూడిన పనిముట్లతో కూడిన ట్రాక్టర్లు రోడ్లపైకి రావడంతో ప్రధాన రహదారులు, గ్రామీణ ప్రాంతాలలోని రోడ్లు దుర్భరంగా తయారవుతున్నాయని పేర్కొన్నారు. దీనితో రైతులు తమకు తెలియకుండానే రోడ్డు ప్రమాదాలకు కారణమతున్నారని దీనిని గ్రహించుకొని రైతులు కేజీ వీల్స్ ట్రాక్టర్ తో రోడ్లపైకి రాకుండా సహకరించాలని ఎస్పీ కోరారు.



## వ్యవసాయాధికారులతో పేట జిల్లా కలెక్టర్ సమావేశం

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 05 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం సాయంత్రం వ్యవసాయాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్యంగా రైతుభీమా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులకు సూచించారు. సీఎం కిసాన్ అప్‌డేట్ చేయాలని ఆధార్‌కార్డు మీసేవ సెంటర్‌లో అప్‌డేట్ చేసి ఈకెవైసి చేయాలని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతిరైతును టచ్ చేయాలని పేర్కొన్నారు. రైతువేదిక దగ్గర సమావేశం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని ఏఈఓలను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.




అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 05 ప్రభాతవార్త :** నాలుగు సంవత్సరాల వయస్సులోనే తన రెండు కళ్లను పోగొట్టుకుని 17 సంవత్సరాల వయసులోనే ప్రొఫెసర్‌గా మారి అంధుల కొరకు బ్రెయిలీ అనే లిపిని కనిపెట్టి అందులకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ. ఇలాంటి గొప్ప మహనీయుడు లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంధుల ఆశ్రమంలో తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం మహిళా రాష్ట్ర కార్యదర్శి మంజుల శోభరాణి ఆధ్వర్యంలో అంధ చిన్నారులతో కలిసి కేక్ కట్‌చేయించి పిల్లలకు పండ్లు అందజేశారు. అనంతరం మంజుల శోభారాణి మాట్లాడుతూ ఇలాంటి మహనీయుడిని ఆదర్శంగా తీసుకుని ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.



## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికెఅరుణమ్మ సూచన మేరకు కమిటీల ఏర్పాటు..

**గద్వాల టౌన్, జనవరి 05 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని 9వవార్డు రాఘవేంద్ర కాలనీలో బిజెపి పార్టీ చేనేత సెల్ జిల్లా కన్వీనర్ మేడం రామకృష్ణ ఆధ్వర్యంలో 227 బూత్ కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటి పత్రాలను బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రామస్వామి అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శులు స్నిగ్ధరెడ్డి, ఎక్బోటె రవికుమార్, నియోజకవర్గ కన్వీనర్ టపాలా రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి కరాట సత్యం, మల్దకల్ మండల అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి విచ్చేశారు. కార్యక్రమంలో 227 బూత్ ప్రధాన కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షులు సాక్రె సురేష్‌కుమార్, సోషల్ మీడియా ఇంఛార్జి బుదార్పు పరశురాం, గోరంట్ల రవి, తిరుమల, ఆంజనేయులు, సారంగి శేఖర్, వాసు, వీరన్న, పోతు సాయిబాబ, ఆనంద్, వెంకటేష్, దిడ్డి మాధవ్, నీలి శివమ్మ, పోతు గోవిందు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల టౌన్, జనవరి 05 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల 29వ వార్డుకు చెందిన లబ్దిదారుడు అరవింద్ తండ్రి జానకి రాములు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా రూ. 20 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, కౌన్సిలర్ మహేష్, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ సవారన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, ఆంజనేయులు, రవి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ ముందు పలువురు బైండోవర్

**వెల్దండ, జనవరి05, ప్రభాతవార్త:** అక్రమంగా నల్లబెల్లం తరలిస్తున్న యువకులను ఎక్సైజ్ పోలీసులు పట్టుకొని గురువారం తహసీల్దార్ చంద్రశేఖర్ ముందు ఎక్సైజ్ పోలీసులు బైండోవర్ చేశారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మండల పరిధిలోని సిలోని బావితండాకు చెందిన రాత్లావత్ మున్య, ఊర్కొండ మండలం రాచాలపల్లి తండాకు చెందిన బి.సందీప్, నాగర్జున్‌సాగర్ నడిగడ్డకు చెందిన పోలేపల్లి శివ టాటా ఏసీ, మారుతి 800 కారులో తరలిస్తున్న 9క్వింటాళ్ల నల్లబెల్లం, 2క్వింటాళ్ల తెల్లబెల్లం, 120 కిలోల పట్టీకను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా వీరితో పాటు రాచూర్ తండాలో నాటుసారా తయారు చేస్తున్న పాత్లావత్ సోమ్లను అదుపులోకి తీసుకొని తహసీల్దార్ ముందు బైండోవర్ పరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నాటుసారాకు అవసరమయ్యే ముడి పదార్థాలను సేకరించిన, తరలించడంతో పాటు నాటుసారాను తయారు చేసిన, విక్రయించిన వారిపై చట్టరీత్య చర్యలు ఉంటాయన్నారు. దాడుల్లో ఎస్ఐ వెంకటేష్, సిబ్బంది మహేష్, సూరజ్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## కళలను సాకారం చేసుకొండి...ఉన్నత స్థానాలకు ఎదగండి..

**వెల్దండ, జనవరి 05, ప్రభాతవార్త:** తమ కళలను సాకారం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే జన్మ సార్థకతమవు తోందని, మనం చేస్తున్న ప్రయత్నంలో ఎన్ని అవరోధాలు ఎదురైన ఎదురించి ముందు నిలబడాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటిలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభం కానున్న ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలకు అర్హత సాధించిన వారితో మిగతా ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత కోచింగ్ అందించనున్నట్లు తెలిపారు. విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు మెరుగుపడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా ఐక్యత ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు.



## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌ను కలిసి అభినందనలు తెలిపిన నాయకులు

**వెల్దండ, జనవరి 05, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, సురమళ్ల సుభాష్ హాజరయ్యారు. ప్రమాణ స్వీకారోత్సవ అనంతరం ఆంజనేయగౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఆంజనేయగౌడ్‌ను సన్మానించిన వారిలో కూన స్కైలాబ్, రాజశేఖర్, గౌతమ్, భీమరాజు, లాలయ్య, రమేష్, శివ, విజయ్, చింటుతో పాటు తదితరులు ఉన్నారు.



## ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి...

### ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు పానుగంటి అంజయ్య

**కల్వకుర్తి, జనవరి 05, ప్రభాతవార్త:** మండలంలో ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు పానుగంటి అంజయ్య అన్నారు. చారకొండ మండల కేంద్రంలో ఆర్యవైశ్య మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్ఐ మాధవరం కళ్యాణ్‌రావు చేతుల మీదుగా పానుగంటి అంజయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్య బంధు మిత్రులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పానుగంటి అంజయ్య మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామన్నారు. ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందుంటారని, సమాజ సేవకై పరితపించడంతో ఆర్యవైశ్య జాతి అభ్యున్నతికి కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో క్యాలెండర్ ఆవిష్కరణలో విరబొమ్ము శ్రీనివాసులు, తోట రాజు, రమేష్, చిన్ని శ్రీనివాసులు, దామెర వెంకటేశ్వర్లు రవి తదితరులు ఉన్నారు.



# ప్రజాస్వామ్య వ్యవస్థను సృష్టించిన ఘనత అంబేద్కర్‌దే..



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు**

**భారత రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం**

**అంబేద్కర్ ఆశయాలను యువత కొనసాగించాలి**

**కెటిదొడ్డి, జనవరి 05 ప్రభాతవార్త :** అంబేద్కర్ చరిత్ర అందరు తెలుసుకోవాలని, తెలంగాణ ప్రభుత్వంలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గువ్వలదిన్నె గ్రామంలో ఎమ్మెల్యే డా. బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ ఆలోచనలు, స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ప్రపంచంలో అత్యంత మేధావిగా గుర్తింపు పొంది నేటిసమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలను సృష్టించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ ఫలాల మూలంగా నేడు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అవకాశాలు దక్కుతున్నాయని తెలిపారు. అంబేద్కర్ ముందు చూపుకు నిదర్శనమన్నారు. అంబేద్కర్ తన జీవితం అంతా కూడా పేదల అభ్యున్నతి కోసం ధారపోశారని తెలిపారు. గ్రామాలలో అందరు కలిసికట్టుగా ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి మనోరమ, జడ్పీటిసి రాజశేఖర్, సర్పంచ్ మహాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్‌రావు, గోపాల్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, యుగంధర్‌గౌడ్, వీరేష్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి శ్రీ తిరుమలనాథస్వామి కళ్యాణ మహోత్సవం (జాతర)

**నాలుగు రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు , 6న రథోత్సవం**

**1200ల ఏళ్లనాటి చరిత్ర కలిగిన దేవాలయం**

**ఆలయ విశిష్టతను వెలికితీసి అభివృద్ధి చేస్తున్న ఆలయ కమిటి ఛైర్మన్**

**జాతరను జయప్రదం చేయాలని వెంకట్‌రెడ్డి పిలుపు**

**రాజాపూర్, జనవరి 05 ప్రభాతవార్త :** జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ మండలం పెద్దపల్లి గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలనాథస్వామి కళ్యాణ మహోత్సవము (జాతర) గురువారం నుండి ప్రారంభం కానుందని ఆలయ కమిటి ఛైర్మన్ సాధు వెంకట్‌రెడ్డి తెలిపారు. శుభకృత్ నామ సంవత్సర పుష్యశుద్ధ చతుర్దశి గురువారం నుండి ఆదివారం వరకు ఉత్సవాలు కొనసాగుతాయని తెలిపారు.

**కార్యక్రమ వివరాలు....**

5వ తేదీన కళ్యాణోత్సవం, 6న రథోత్సవం, 7న శకటోత్సవం, బండ్లు తిరుగుట, 8న చక్రతీర్థం, దోపు కార్యక్రమాలు ఉంటాయని వెంకట్‌రెడ్డి వివరించారు. భక్తులందరు సకాలంలో విచ్చేసి ఈ ఉత్సవమును తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భగవత్ కృపకు పాత్రులు కాగలరని సాధు వెంకట్‌రెడ్డి తెలిపారు. జాతర ఉత్సవాలకు బాలానగర్ నుండి బస్సు, ఆటో సౌకర్యం కూడా కలదు. 1200 ఏళ్ల నాటి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నా అని ఆలయ కమిటి ఛైర్మన్ సాధు వెంకట్‌రెడ్డి తెలిపారు. బాలానగర్ మండలం పెద్దరేవల్లి గ్రామంలో గల గుట్టపై వెలసిన శ్రీ తిరుమలనాథస్వామి ఆలయానికి ఎంతో చరిత్ర ఉందని ఆలయ కమిటి ఛైర్మన్ సాధు వెంకట్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సప్తపతి, శివనాగిరెడ్డిలు అన్వేషించి ఆలయ విశిష్టతను కనుగొన్నారని తలిపారు. అంతకు ముందు స్వర్గీయ వరంగల్ బచ్చిరెడ్డి స్తపతి తదితరులు ఆలయాలను పర్యవేక్షించేవారని, ఇలాంటి మహా పండితులు శ్రీ తిరుమలనాథస్వామి ఆలయాన్ని గుట్టపై నిర్ధారించడం జరిగిందని, ఇంతటి విశిష్టత మహిమగల ఆలయాన్ని వెలిసితీసి అభివృద్ధి చేయడంలో తాను ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధి పరుస్తున్నామని సాధు వెంకట్‌రెడ్డి వెల్లడించారు. శ్రీ తిరుమలనాథస్వామి మహోత్సవ జాతర వేడుకలను సాధువెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తుండడం గొప్ప విశేషం. ఇంతటి మహిమగల ఎంతో విశిష్టత చరిత్ర గల శ్రీ తిరుమలనాథస్వామి కళ్యాణ మహోత్సవ జాతరను బాలానగర్ మండల ప్రజలతోపాటు జడ్చర్ల నియోజకవర్గం ప్రజలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని, జాతరను జయప్రదం చేయాలని సాధు వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు.



శ్రీ తిరుమలనాథస్వామి ఆలయం



# అందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం..

### గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు హరీశ్వర్‌రెడ్డి

**బిజినేపల్లి, జనవరి 05 ప్రభాతవార్త :** అందరి సహాయ సహకారాలతో గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండ్లపల్లి హరీశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం బిజినేపల్లి మండలం గంగారం గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తనతండ్రి కీ॥శే॥ గుండ్లపల్లి వెంకటరెడ్డి స్మారకార్థం విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందించారు. ఈ సందరన్భంగా హరీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు శారీరక, మానసిక ఎదుగుదలకు చదువులు ఎంత ము ఖ్యమో క్రీడా కార్యకలాపాలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. విద్యార్థి దశనుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడం వల్ల ఉజ్వల భవి ష్యత్తు ఉంటుందని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం బాగుంటుందని అన్నారు. ముఖ్యంగా ఉపాధ్యా యులు విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి మరింత ప్రోత్సా హాన్ని ఇవ్వాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. ముఖ్యంగా ఏ గ్రామమైన అభివృద్ధి చెందాలంటే దాతల సహకారం ఉన్నప్పుడే ఆగ్రా మాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన పాఠశాలకు ఎన్ని సేవలు చేసిన తక్కువేనని ఆ అవకాశాన్ని పాఠశాల యాజమాన్యం తనకు కల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ముందుగా పాం॰శాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన హరీశ్వర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ అడగగానే పాఠశాల అభివృద్ధికి తనదైన శైలిలో స్కూల్‌నేమ్ బోర్డు, విద్యార్థులకు స్పోర్ట్ యూనిఫామ్‌లు ఇప్పించడం జరి గిందని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలలో భారతదేశ చరిత్ర తెలిపి చిత్రపటాలకు తెలంగాణ ఖ్యాతిని చాటిచెప్పి చిత్రపటా లకు వేయించడం జరిగిందని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా పార్టీలకతీతంగా గ్రామ నాయకులు, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్, రత్నశేఖర్, రాజప్ప, యాకుబ్‌అలీ, కురుమయ్య, రమాదేవి, ఇందుమతి, రామస్వామి, పూర్వ విద్యార్థులు బి. రాజవర్ధన్‌రెడ్డి, శాంతయ్య, విష్ణు, బూరయ్య, రాములు, ఉప్పమోని శివ, శ్రీకాంత్‌రెడ్డి, ఆటో పర్వతాలు, విద్యార్థినీ, విద్యార్థులు పార్టీలకతీతంగా గ్రామ నాయకులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు క్రీడా సామాగ్రిని అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుండ్లపల్లి హరీశ్వర్‌రెడ్డి

# కారెక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు...

### - ప్రభుత్వ పథకాలే చేరికలకు మూలం..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 05, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు కారెక్కుతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ మండలం మంతటి గ్రామ సర్పంచ్ చికొండ్ర నాగమణి నాగయ్య తన బృందం దాదాపు 300 మంది సభ్యులు, మల్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన 200 మంది నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా నిధులను మంజూరు చేయడం విశేషమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాదు... భారతదేశంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మేమందరం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

# వాసవీక్లబ్ క్యాలెండర్‌ను ప్రారంభిస్తున్న జూలూరి రమేష్‌బాబు

**కల్వకుర్తి, జనవరి 05, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కల్వకుర్తి వాసవీక్లబ్ కేసీజీఎఫ్ 2023ను వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, ఇంటర్నేషనల్ డైరెక్టర్ కల్వ హరికృష్ణ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవీక్లబ్ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాసవీక్లబ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జూలూరి రమేష్‌బాబు, కల్వ హరికృష్ణల చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రీజినల్ ఛైర్మన్ ఇరువెంటి రమేష్, జిల్లా ఇన్‌చార్జిలు కలిమిచెర్ల రమేష్, సభ్యులు శివ్వ జగదీశ్వర్, నీల లింగం, కలిమిచెర్ల గోపాల్, మనోహర్, అశోక్, చంద్రశేఖర్, శంకర్, పోల విజయ్‌కుమార్, వాసవీక్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు, ఆర్థిక కార్యదర్శి దుర్గి అశోక్, వనితాక్లబ్ అధ్యక్షురాలు చిదిరే శ్రీ లక్ష్మి, ప్రధాన కార్యదర్శి కల్వ లక్ష్మీ, ఆర్థిక కార్యదర్శి దుగ్గి ధనలక్ష్మీ, కూన సంతోష్, శ్రీధర్, కొండూర్ కృష్ణయ్య, రఘు, సాయిబాబు, నరసింహులు, గుబ్బ ప్రభాకర్, వాసవీ, వనితాక్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.



వాసవీక్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

## మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం




**కల్వకుర్తి, జనవరి 05, ప్రభాతవార్త:** విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని హైదరాబాద్‌లోని ఆమె చాంబర్‌లో కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం మర్యాద పూర్వకంగా కలిశారు. పట్టణంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి మంత్రి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కల్వకుర్తి ఆర్టీసీ డిపో అభివృద్ధికి సహకరించాలన్నారు.

## కోయిల్‌సాగర్‌లో 29.8 ఫీట్లకు తగ్గిన నీటిమట్టం



**దేవరకద్ర, జనవరి 04 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో గురువారం నీటిమట్టం 29.8 ఫీట్లకు తగ్గింది. ప్రాజెక్టు ఆయకట్టుకు గత కొన్ని రోజులుగా కుడి, ఎడమ కాలువల ద్వార నీటిసరఫరా కొనసాగుతుంది. దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గింది. గత నెల 25న ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు దేవ రకద్ర, నారాయణపేట ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేంద ర్‌రె డ్డిలు నీటిసరఫరాను ప్రారంభించిన విషయం విధితమే. ఈ నీటిస రఫరా దాదాపు 10 రోజుల పాటు ఏకధాటిగా కొనసాగుతుం ది. అయితే ఆయకట్టుకు నీటిసరఫరా చేస్తుండటంతో ప్రాజెక్టు పరిది లోని దేవరకద్ర, మరికల్, ధన్వాడ మండలాలకు చెందిన ఆయకట్టు రైతులు వ్యవసాయపనులు ప్రారంభించారు.

## వివాహవేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు



**దేవరకద్ర, జనవరి 04 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో గురువారం జరిగిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ జిల్లా డిసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ కుమారుడి వివాహానికి జిల్లా డీసీసీ అధ్యక్షుడు జి.మదుసూధన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వరుడికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీపీసీసీ ప్రధానకార్యర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ కూడ ఈ వివాహా వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదీప్‌గౌడ్ కూడ వరుడికి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ నాయకుడు ప్రశాంత్‌రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు జహీర్ అక్తర్, యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ఫసియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

## ● క్రీడలు స్నేహ బంధాన్ని పెంచుతాయి: ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జనవరి 5, ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించినప్పుడే నిజమైన క్రీడాకారులుగా రాణించగలుగుతారని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలు స్నేహ బంధాన్ని పెంచుతాయని ఆయన అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో శ్రీ రామాంజనేయ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని పెంపొంది స్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఓటమి గెలుపుకు నాంది అని, ప్రతి క్రీడాకారుడు ఓటమి చెందితే నిరుత్సాహ పడవద్దని, భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించేందుకు అవకా శాలు కలిసి వస్తాయని భావించి క్రీడాకారులతో స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి ఉండాలన్నారు. క్రీడల వల్ల ఎక్కడో ఉన్న వ్యక్తులతో పరిచయాలు ఏర్పడి స్నేహబంధాలు ధృడంగా మారి ఎన్నో అవకాశాలు కలిసి వస్తాయని, వాటితో అభివృద్ధి చెందేందుకు కూడా ఉపయోగపడుతాయని వారు పేర్కొన్నారు. గ్రామీణ క్రీడలను పెంపొందించేందుకు అధి కారులు, ప్రజా ప్రతినిధులకు, గ్రామ యువకులకు ప్రోత్సాహం కల్పించి క్రీడలను మరుగున పడకుండా అభివృద్ధి చేయా ల్సిన బాధ్యత ఎంతైన ఉందన్నారు. టోర్నమెంట్‌లో 60 క్రీడా జట్లు పాల్గొన్నట్లు క్రీడా నిర్వాహకులు తెలిపారు. కార్య క్రమంలో క్రీడా నిర్వాహకులు, స్థానిక కౌన్సిలర్లు, ఫౌండేషన్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## అసైన్డ్ భూముల బదిలీ నిషేధ చట్టాని రద్దు చేయాలి

**వనపర్తి టౌన్, జనవరి 5 ప్రభాతవార్త:** వనపర్తి మండల ఆధ్వర్యంలో వనపర్తి మండల కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర భూములు కలిగిన రైతులకు హక్కులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే పీఓటీ యాక్ట్ 1977 చట్టాన్ని రద్దుపరిచి తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ అసైన్డ్ భూములు బదిలీ నిషేద చట్టం 2018ని రద్దు చేయాలని కోరారు. టీఎస్సీ బీసీఓసీ పేద రైతులకు అమ్మకాలు, కొనుగోలు జీపీఏ రిజిస్ట్రేషన్ ద్వారాలావాదేవీలు జరుగుటకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి అసైన్డ్ భూములు కలిగిన రైతులకు న్యాయం చేయాలని, సాదా బైవాను ద్వారా కొనుగోలు జీపీఏ రిజిస్ట్రేషన్ ద్వారా లావాదేవీలు జరుగుటకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి అసైన్డ్ భూములు కలిగిన రైతులకు న్యాయం చేయాలని, సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి చాలా సంవత్సరాల క్రితం మోకపై ఉంటూ వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు భూయ. మాన్య హక్కులు కల్పించి ప్రభుత్వం ద్వారా అందే రైతుబంధు, రైతు ఇన్సూరెన్సు సబ్సిడీలు అన్ని సౌకర్యాలు పట్టాదారుల మాదిరిగానే అసైన్డ్ భూమి రైతులకు కూడా అందించాలని కోరామని అసన్డ్ భూమి సమితి ఏబీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఈరపోగు శ్రీనివాస్ తెలిపారు.

## ఉపాధ్యాయ బదిలీల, పదోన్నతి షెడ్యూల్ ప్రకటించండి


పీఆర్‌టీయు టీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్, జనవరి5 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘణపూర్ లో గురువారం 2023 నూతన సంవత్సర కాలదర్శిని ని మండల విద్యాధికారి ఉషారాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయు టీఎస్ మండల అధ్యక్షులు బి.శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ పదోన్నతుల, బదిలీల షెడ్యూల్ త్వరలో ప్రభుత్వం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీఈఓ ఉషారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను పెంచడానికి కృసి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మామిడిమాడ జీహెచ్ఎమ్ వేణు గోపాల్‌రెడ్డి, బాలికోన్నత పాఠశాల జీహెచ్ఎమ్ అరుణ, పీఆర్‌టీయు మండల ప్రధాన కార్యదర్శి నాగేషయ్య, ప్రాథమిక సభ్యులు సురేందర్‌రెడ్డి, భాను ప్రకాష్, కృష్ణమోహన్, సాయన్న, అక్తర్‌పాషచ శ్రీశైలం, శ్రీనివాస్‌రెడ్డి, తాజొద్దీన్, విద్యారాణి, త్రివేణిచహబీబ్ ఉన్నిస, షైనీ, సంధ్య రాణి, అరుణజ్యోతి, కృష్ణవేణి, కల్పన, మల్లయ్య, వెంకటేష్, రామకృష్ణ, హీరాలాల్, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఎన్‌పీఆర్‌డీ మండల కన్వీనర్‌గా శ్రీనివాస్

**ఖిల్లాఘణపురం, జనవరి5 ప్రభాతవార్త:** హైదరాబాద్ కార్యాలయంలో వికలాం గుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో జల్లాఘణపురం మండలానికి చెందిన పోయికటి శ్రీనివాస్‌ను ఎన్‌పీఆర్‌డీ ఇండియా మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా నియమించి నట్లు తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్ కిబ్జిల్లా అధ్యక్షులు రాజుకు రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రామకృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వికలాంగుల సమస్యల గురించి పరిష్కారం దిశగా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి నాగయ్య, మండల అధ్యక్షులు శ్రీను నాయక్, మండల ప్రధాన కార్యదర్శి కురుమయ్య పాల్గొన్నారు.


ఎన్‌పీడీఆర్‌డీ మండల కన్వీనర్ శ్రీనివాస్

## గ్రామ పంచాయతీ నిధులతో అండర్ డ్రైన్ పనులు ప్రారంభం

**రాజాపూర్, జనవరి 5 ప్రభాతవార్త :** కోడుగల్ గ్రామంలో రూ.2 లక్షలతో అండర్ డ్రైనేజ్ పనులను జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ పంచా యతీలలో అన్ని రకాలుగా అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. స్మశాన వాటికలు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, తడి, పొడి చెత్తకు సెగ్రిగేషన్ షెడ్, సిసిరోడ్లు, అండర్ డ్రైన్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. భూమిపూజ చేసిన వారిలోసర్పంచ్ మమత నవీన్‌రెడ్డి, ముడా డైరెక్టర్ ఇంతియాజ్ ఖాన్, ఉపసర్పంచ్ రామచంద్రయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, రైతుబంధు అధ్యక్షులు నర్సింలుగౌడ్, సర్పంచ్ మోహన్ నాయక్, బండ వెంకటయ్య, నాగరాజుగౌడ్, సురెందర్‌రెడ్డి, నయూమ్ పాల్గొన్నారు.



## రైతుల ఖాతాలోకి రూ. 6.26 కోట్లుజమ

### వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి

**లింగాల, జనవరి 05 ప్రభాతవార్త :** రైతులకు వ్యవసాయ పెట్టుబడి కింద రైతుల ఖాతాలోకి రూ. 6.26 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసినట్లు వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి గురువారం తెలిపారు. మండలంలోని మొత్తం రైతులు 11,156 మంది రైతులు ఉన్నారని, రూ. 15.73 మంజూరు చేయగా ఇప్పటివరకు 7,414 మంది రైతులకు రూ. 6.26 కోట్లు జమ చేశారని తెలిపారు. మిగిలిన 3378 రైతులకు దశల వారిగా రైతు ఖాతాలోకి జమవుతున్నట్లు ఏఓ తెలిపారు. ఆన్‌లైన్ జాప్యం వలన కొంత మంది రైతులకు ఆలస్యంగా జమ చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులు యువశాస్త్రవేత్తలుగా రాణించాలి

◆ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి: ఎంపీపీ మేఘారెడ్డి, ఇండియా లిటరసీ ప్రోగ్రాం ఆర్గనైజర్ రవిమణి

**పెద్దమందడి, జనవరి 5 ప్రభాతవార్త:** మనిగిల్ల పాఠశాలలో చదివే పేద విద్యార్థులందరు యువ శాస్త్రవేత్తలుగా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని పెద్దమందడి ఎంపీపీ మేగారెడ్డి, ఇండియా లిటరసీ ప్రోగ్రాం ఆర్గనైజర్ రవి మణి పిలుపునిచ్చారు. గురువారం మనిగిల్ల పాఠశాలలో నిర్వహించిన సైన్స్ విజ్ఞాన మేళ ను వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రత్యేక కృషితో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత ను వెలికితీసి వారిని తీర్చిదిద్దాలని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు అందరు ఉన్నత స్థాయికి చేరుకుంటేనే ఎంతో కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు ఆత్మ సంతృప్తి కలుగుతుందని అన్నారు. పాఠశాలలో మొత్తం 60 ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అందులో 30 సైన్స్15 గణిత నమూనాలు, మరో 15 వివిధ పాఠ్యాంశాలకు సంబందించిన నమూనాలను ప్రదర్శించారు. బెలూన్ రాకెట్, బాటిల్ రాకెట్, పారచుట్, డీజే సిస్టమ్, ఇంధన వాయువులు, విద్యుత్ వలయాలు, హైడ్రాలిక్ సిస్టిమ్, సౌర కుటుంబం, పోలో గ్రామ్ వీడియోలు, గుండె, మెదడు నమూనాలు మొదలగు ప్రయోగాలు సైన్స్ వేర్‌లో ప్రదర్శించి విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. కార్య క్రమంలో సర్పంచ్ సరితా తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు శంకర్‌గౌడ్, ఆర్డీఎస్ నిర్వాహకురాలు చిన్నమ్మధామస్, జ్యోతి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


సైన్స్‌వేర్‌లో విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి


పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోస్తున్న ఎంపీపీ


బెలూన్ రాకెట్ ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

# రైతులకు తక్షణమే రుణమాఫీ చేయాలి

◆ వనపర్తి జిల్లా రైతు సంఘం కార్యదర్శి ముమ్మడి పరమేశ్వరిచారి

**వనపర్తి టౌన్, జనవరి 5 ప్రభాతవార్త:** రైతులకు తక్షణమే రూ.లక్ష వరకు రుణమాఫీ చేయాలని వనపర్తి జిల్లా రైతు సంఘం కార్యదర్శి ముమ్మడి పరమేశ్వరిచారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు అమలు చేయకపోవడం సిగ్గు అని అన్నారు. రైతులు బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు వడ్డీలు పెరుగుతూ రైతులకు పెట్టుబడులకు బ్యాంకు వారు అప్పులు ఇవ్వక ప్రైవేటు వ్యక్తులతో అధిక వడ్డీలకు తీసుకొచ్చి అప్పుల పాలయ్యే పరిస్థితో ఉన్నందున ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారంగా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండిలక్ష రూపాయలుఅస్సలుదానికి సంబందించిన వడ్డీతో సహా రైతుల రుణమాఫీ చేయాలని ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు అయిపోయిన నేటి వరకు అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. రుణమాఫీ చేస్తారని ఆలోచనతో రైతులు రుణాలు చెల్లించక రెన్యువల్ చేయించుకోక బ్యాంకు వారి అధిక వడ్డీ కట్టవలసిన అవసరం వస్తుందని అన్నారు. బ్యాంకు వారు కూడా సంవత్సరం లోపు రెన్యూవల్ చేయించుకోవాలని ప్రతి ఒక్క రైతుకు సంవత్సరంలోపే సమాచారం ఇవ్వాలని ఆ విధంగా ఇవ్వకుండా బ్యాంకు వారు నిర్లక్ష్య వైఖరితో కనీసం రైతులకు ఫోన్ చేసి రినువల్ చేయించుకోండి అని చెప్పే విధంగా లేకుండా బ్యాంకు అధికారులు ప్రవర్తిస్తున్నారని అన్నారు. పెద్దమందడి ఏపీజీవీబీ బ్యాంకుతలో రైతులకు రెన్యువల్ చేసుకోమని ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా వారి ఇష్టానుసారం రైతులకు నోటీసులుపంపుతూ బ్యాంకు దగ్గర వెళ్లి మాట్లాడితే మాకు రైతులకు రెన్యువల్ చేసుకోమని చెప్పాల్సిన అవసరం లేదని మా ఇష్టం వచ్చినప్పుడు రైతులకు నోటీసులు పంపుతూ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్లు నిర్లక్ష్య ధోరనితో సమాధానం చెప్పడం జరిగిందని అన్నారు. రైతులు చాలా ఇబ్బందులు పడవలసిన అవసరం వస్తుందని ఇలాంటి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోని రైతులకు సంవత్సరం లోపు సమాచారం ఇచ్చే విధంగా చూడాలని బ్యాంకు వారు మధ్యలో రైతులను మోసం చేస్తున్నారని ఇప్పటికైనా బ్యాంకు వారు స్పందించి రైతులకు సంవత్సరం లోపు ఫోన్లో సంప్రదించి రైతులకు లోన్ రెన్యువల్ చేసుకోమని ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని ప్రభుత్వం ఏర్పడినప్పడి నుండి వడ్డీఅసలు లక్ష రూపాయలు తక్షణమే చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో రైతులను పెద్దఎత్తున సమకూర్చి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.


రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరా ఆచారి

# సంఘటితంగా హక్కులను సాధించుకుందాం!

## ● ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్

**బిజినేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:** మత్స్యకారులంతా సంఘటితంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని మత్స్యకార సహకార సంఘం భవనంలో గురువారం మండల మత్స్యకార సహకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. గ్రామాలలో అత్యధికంగా ముదిరాజ్ మత్స్యకార కులానికి చెందిన జనాభా ఉన్నారని వీరంతా ఏకతాటిపై ఉండి ప్రభుత్వంతో కావలసిన పనులను చేయించుకోవచ్చున్నారు. గ్రామాలలో రాజకీయంగా, సామాజికంగా శాసించే స్థాయిలో ఉండాలంటే ముదిరాజ్‌లంతా ఐక్యంగా తమ బలాన్ని చూపాలని తెలిపారు. గ్రామాలలో కొందరు చెరువులను అక్రమంగా కబ్జాలు చేసి చెరువులు అన్యాక్రాంతం కావడంతో మత్స్యకారులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులంతా ఏకమై చెరువు శిఖం భూములు కబ్జాలకు గురి కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతి కోసం ఉచితంగా చేప పిల్లల పంపిణీ, మోపెడ్‌ల అందజేత వంటి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. అలాగే మత్స్యకారులు ఎవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినా, గాయపడినా ఉచిత జీవిత భీమా అందిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మత్స్యకారుల అభివృద్ధి కోసం మత్స్యకార భవనాల నిర్మాణం మత్స్యకారుల వ్యక్తిగత రుణాలు వంటి పథకాలను అమలు చేస్తూ ఆదుకుంటున్నారని కొనియాడారు. అంతకు ముందు మండల మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు తుమ్మల అల్లోజి, మత్స్యకార సహకార సంఘం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ గంగనమోని తిరుపతయ్య మాట్లాడారు. ఉమ్మడి జిల్లా డైరెక్టర్ బొందయ్య, శాయిన్‌పల్లి సర్పంచ్ మస్కూరి అవంతి, మండల ప్రధాన కార్యదర్శి మస్కూరి బంగారయ్య, జిల్లా నాయకులు బంగారయ్య, హరికృష్ణ, శ్రీనివాసులు, చంద్రమౌళి, కంపెనీల పర్వతాలు, ఆంజనేయులు, జంగయ్య, మిద్దె యాదయ్య, మస్కూరి శంకర్, గంగాధర్, భూపేష్, మార్కొండయ్య తదితరులు ఉన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిపి

# ఆలయ రహదారి మరమ్మత్తులు

**ఖిల్లాఘణపురం, జనవరి 5 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జల్లా గట్టుపై స్వయంభుగా వెలసిన వీరాంజనేయస్వామి ఆలయం వరకు రహదారి మరమ్మత్తు పనులను గురువారం చేపట్టినట్లు సర్పంచ్ క్యామ వెంకటరమణ తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జల్లా గట్టు పై వెలసిన శ్రీవీరాంజనేయ స్వామి ఆలయంలో 3రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో రహదారి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండావాహనాలు ఆలయం వరకు వెళ్లేట్లుగా ప్రత్యేకంగా రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్నామని అన్నారు. రోడ్డు ఏఅర్పటుకు ప్రత్యేక మిషనరీలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. గతంలో నిర్మించిన రోడ్డు ధ్వంసమై వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ఇబ్బందులు కలగకుండా రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నామని అన్నారు. ఘన చరిత్ర గల జల్లా గట్టు కు పురావస్తు శాఖ వారు గుర్తించి పర్యాటక కేంద్రంగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో బెస్త గోపాల్, గోనెల శ్రీను పాల్గొన్నారు.


రోడ్డు మరమ్మత్తు పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ వెంకటరమణ

## డీఎన్ఆర్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ


డీఎన్ఆర్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎర్ర శేఖర్

**ఊర్కొండ, జనవరి 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఊర్కొండ మండల మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి 2023వ సంవత్సరానికి సంబంధించి ప్రచురించిన క్యాలెండర్లను గురువారం జడ్చర్ల పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆవిష్కరించారు. నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై డీఎన్ఆర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో డీఎన్ఆర్ చేపడుతున్న సేవలను కొనియాడారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మనిషిగా రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లోకి సంపాదించుకోవడానికి కాదు... పేద ప్రజలకు సేవ చేయడం కోసమే రావాలని, డీఎన్ఆర్ మాత్రం తనకున్న వ్యాపారాలను ప్రక్కన పెట్టి డీఎన్ఆర్ తన తండ్రి బాటలో నడుస్తూ పేద ప్రజలకు సేవలు చేస్తూ వారి ఆశీస్సులు పొందుతున్నారని పేర్కొన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిలు, జంగయ్య, శ్రీనివాస్‌గౌడ్, సత్యం, విజయ్ కుమార్, శేరిబాబా, రఘు, రమేష్, శ్రీనివాస్, భాస్కర్, చంద్రశేఖర్, గిరిగౌడ్, సూరిగౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని తహసీల్దార్‌కి వినతి


తహసీల్దార్‌కి వినతిపత్రం అందిస్తున్న దళిత అభివృద్ధి సంఘం నాయకులు

**వనపర్తి టౌన్, జనవరి5 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ మారెమ్మకుంట హరిజనవాడ పక్కనఉన్న ప్రభుత్వ భూమికి సర్వే నెంబర్ 1063/1064 భూమి అన్యాక్రాంతం, కబ్జాకు ప్రభుత్వ భూమి రోజు రోజుకు గురవుతు న్నదని ఎలాంటి ప్రభుత్వం అనుమతులు లేకుండా అక్రమంగా ప్లాటు భవ నాలే, నిర్మితమవుతున్నాయనివనపర్తి జిల్లాఅభివృద్ధి సంఘం అధ్యక్షులు రవిప్రసాద్ తహసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. తహసిల్దార్ రెండు రోజులలోపు సర్వే నెంబర్ 1063/1064 ప్రభుత్వ భూమిని సర్వేచేయించి బౌండరీ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దళిత అభివృద్ధి సంఘం నాయకులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్లాట్లు నిర్మితమవుతున్న దురాక్రమాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి అన్యాయంగా ఆక్రమిస్తున్న వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోని ప్రభు త్వ భూములను కాపాడాలని వారు కోరారు. అన్యక్రాంతం అవుతున్న భూములపై అధికారులు స్పందించకుంటే దళిత అభివృద్ధి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శాంతియుత మార్గంలో పెద్దఎత్తున ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

## మహిళలు అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా స్థిరపడాలి


అధ్విత కంప్యుటర్ ఎంబ్రైడయిరీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌బీఐ మేనేజర్ బి.శ్రీనివాసులు

**అడ్డాకుల, జనవరి 5 ప్రభాతవార్త:** మహిళలు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకునేందుకు అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా స్థిరపడి కుటుంబాలను బాగుచేసుకోవాలని అడ్డాకుల ఎస్‌బీఐ మేనేజర్ బి.శ్రీనివాసులు మహిళలకు పిలుపునిచ్చారు. అడ్డాకుల మండల కేంద్రంలో బ్యాంకు రుణ సహాయంతో నూతనంగా ఏర్పాటు చేసిన అధ్విక కంప్యూటర్ ఎంబ్రైడయరి, కిడ్స్ అండ్ లేడీస్ టైలరింగ్ సెంటర్ ను మేనేజర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వం, బ్యాంకులు ఇచ్చే రుణ సహాయంతో వివిధ రంగాల్లో మిని పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలని స్వయం కృషి తో ఎదిగేందుకు మహిళలు టైలరింగ్, ఎంబ్రైడయరింగ్ వివిధ షాపులను ఏర్పాటు చేయాలని మహిళలు ఆర్థికంగా రానించినప్పుడే కుటుంబాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. కార్యక్రమంలో అడ్డాకుల సర్పంచ్ మంజుల భీమన్న యాదవ్, మహిళా సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కెరటం ఆంజనేయగౌడ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే ఆల, బీఆర్ఎస్ నాయకులు


ఆంజనేయ గౌడ్‌ను సన్మానిస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**మదనాపురం, జనవరి 5 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ కెరటం ఓయూ విద్యార్థి జేఏసీ నేత మాజీ బీసీ కమిషన్ సభ్యులు నూతనంగా తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మెన్ డా.ఆంజనేయ గౌడ్ ను గురువారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, వనపర్తి జడ్పీ వైస్ చైర్మెన్ వామన్ గౌడ్, మదనాపురం మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు వడ్డె రాములు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం ఆయన హైదరాబాద్ లోని లాల్‌బహదూర్ స్టేడియంలోజరిగిన ప్రమాణస్వీకారం కార్యక్రమానికి, వనపర్తి, గద్వాల తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ఉమ్మడి జిల్లాల నుండి పెద్దఎత్తున బీఆర్ఎస్ నాయకులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంకుట సంస్థ చైర్మెన్ సాయిచంద్, బీఆర్ఎస్ నాయకులు మహేష్, రవి, కురుమయ్య, కండక్టర్ రాములు, సాయిలు యాదవ్, అ శోక్, అజీజ్, సత్యం యాదవ్, ప్రశాంత్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## నేడు కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్ష

**ఇటిక్యాల, జనవరి 5 ప్రభాతవార్త :** జనవరి 18 నుండి రెండవ విడత జరిగే కంటి వెలుగు కార్యక్రమంపై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన అధికారులు, వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రాఘవ తెలిపారు. సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైద్య సిబ్బంది సమావేశానికి సకాలంలో హాజరు కావాలన్నారు.

## ఉత్తమ విద్యార్థులను తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదే: ఎమ్మెల్యే




పిఆర్‌టియు టిఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

**మహ్మదాబాద్, జనవరి 5 ప్రభాతవార్త:** పిఆర్‌టియు టిఎస్ మహ్మదాబాద్ మండలశాఖ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులను తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదని, వారి సమస్యల బాధ్యత తమదని, ఉపాధ్యాయుల పక్షపాతి పిఆర్‌టియు అని అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షులు విజయానంద్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటొండ్డి, గిరిధర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, రాజేశ్వర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా బాధ్యులు రామకృష్ణారెడ్డి, గీత, మంజుల, హనుమంతు, ఓంప్రకాష్, మంగమ్మ, రత్నమాల, ప్రకాష్‌రావు, నాగరాజు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను సిద్ధం చేసి పోలింగ్ బూత్‌లలో అందుబాటులో ఉంచాలి



అధికారులతో మాట్లాడుతున్న మండలాధికారి పద్మావతి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 5 ప్రభాతవార్త :** ఓటరు జాబితతాను సిద్దంచేసి జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్‌లలో అందుబాటులో ఉంచడం జరిగిందని రాజస్వ మండలాధికారి పద్మావతి సూచించారు. గురువారం వనపర్తి ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో వనపర్తి నియోజకవర్గ ఓటర్ల జాబితాపై గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని (290) పోలింగ్ బూత్‌లలో ఓటరు జాబితా అందుబాటులో ఉంచడం జరిగిందని ఆమె తెలిపారు. 01.04.2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమపేరును నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాను ఆమె పరిశీలించి, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆమె అందజేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ రాజేందర్‌గౌడ్, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**వనపర్తి టౌన్, జనవరి5 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో తెలంగాన ప్రదాన న్యాయస్థానం ప్రాంగణంలో జస్టిస్ డా.డి.నాగార్జున జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమాజంలో అవినీతి అరికడుతున్నటువంటి ఇలాంటి సంస్థలు ఇంకా ముందుకురావాలని అప్పుడే భావి భారతాన్ని మనం చూడవచ్చునని తెలిపారు. ఎప్పుడైతే సమాజం గుర్తించి నడుచుకుంటుందో దేశ ప్రగతి సాధించడం సులభతరం అవుతుందని తెలిపారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి చేపట్టే కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ చైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు సమాచార హక్కు పరిరక్షణ సమితి గురించి పూర్తి వివరాలు వారికి వివరించారు. సామాన్యుని చేతిలో వజ్రాయుధం లాంటి ఈ సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకొని ప్రజలకు ఎంతో న్యాయం పొందుతున్నారని వివరించారు. గ్రామ, మండల, తాలూకా, జిల్లాలు, 23 రాష్టాలలో మా సంస్థను స్థాపించామని త్వరలో జాతీయ అవగాహన సదస్సు జరగబోతున్నామని తెలిపారు. అదే మాదిరిగా సంస్థలోని కార్యకర్తలు ఎలాంటి పారితోషికాన్ని ఆశించకుండా వారి సొంత పనులను వారు చేసుకుంటూ సమాజం బాగు కొరకు కొంత సమయాన్ని కేటాయిస్తున్నారు. విశాల దృక్పథంతో చేపట్టినటువంటి ఈ మహా కార్యక్రమానికి మీరు సమయం ఇవ్వడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దుశ్యల సత్యనారాయణ, డియల్ పాండు, జీపీ హైకోర్టు ఆఫ్ తెలంగాణ జాతీయ కోఆర్డినేటర్ గాదం ఉత్తరయ్య ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ బండమీది అంజయ్య, కోఆర్డినేటర్ కన్నెబోయిన ఉషారాణి, ఆర్గనైజింగ్ కోఆర్డినేటర్ జి.యాదగిరి, సదాలక్ష్మీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీ మేరకు 24గంటలు కరెంటు ఇవ్వాలి

**వనపర్తి టౌన్, జనవరి 5 ప్రభాతవార్త:** ప్రభుత్వం హామీ ప్రకారం వ్యవసాయనికి 24గంటల కరెంటు ఇవ్వాలని అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీరామ్ డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి సీపీఐ జిల్లా కార్యలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 12గంటలు సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు, పలు కారణాల వల్ల 10గంటలు మించడం లేదని అన్నారు. ఎల్‌సీ, పీక్ లోడ్తో ట్రిప్ మరమ్మత్తులో అంతరాయం ఉందని అన్నారు. చాలా నియంత్రికల ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఏబీ స్విచ్లు ఏర్పాటు లేకపోతే అంతరాయానికి కారణం అవుతుందని అన్నారు. ఒక నియంత్రిక పరిధిలో ఒక్క మోటార్ మరమత్తు వచ్చిన ఆ సబ్ స్టేషన్ నుండి లైన్ క్లియర్ తీసుకోవాల్సి వస్తుందని ఆ సబ్ స్టేషన్ పరిధి మొత్తం మోటర్లకు సరఫరా ఆగిపోతుందని అన్నారు. కంట్రోల్ రూమ్ ఆదేశాల మేరకు తరుచు సరఫరా వేళలను మార్యుతున్నారని డిసెంబర్ 18వ తేదీ కి ముందుకు సాగురుకు రాత్రిపూట ఇప్పుడు పగలుపూట ఇస్తున్నారని పేర్కొన్నారు. తరుచు వేళల మార్పుతో రైతుల్లో ఆందోళన ఉందన్నారు. 24గంటలు ఇస్తే ఈ సమస్య తీరుతుందని అన్నారు. వరిసాగు లక్ష్యం 81వేల ఎకరాలుగా కాగా ఇప్పటివరకు అత్యల్పంగా మాత్రమే సాగైందన్నారు. ప్రాజెక్టులతో పాటు బావులు, కాల్వలపై మోటర్లతో సాగు చేస్తారని 24గంటల కరెంటు అవసరం ఎంతో ఉందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జె.రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శంకర్ పాల్గొన్నారు.

## మేడికొండలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**అయిజ, జనవరి5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మేడికొండ గ్రామంలో గురువారం డా. బాబా సాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, స్థానిక ఎమ్మెల్యే అబ్రహం, ఢిల్లీ అధికార ప్రతినిధి మంద జగన్నాథం, బంగారు శృతిలు హాజరై విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి, భారతదేశం గర్వించదగ్గ అసమాన ప్రతిభ కలిగిన బాబా సాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాత అని ఆయన విగ్రహావిష్కరణలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజాసంఘాల నాయకులతోపాటు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మికాంతారావు, గ్రామసర్పంచ్ తిప్పారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

# గ్రామ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

- సర్పంచ్‌లకు మనో వేదన కలిగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- మాధారం గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధ్యాప నికిల్‌రెడ్డి

**ఊర్కొండ, జనవరి 5, ప్రభాతవార్త:** గ్రామ వ్యవస్థను న్వీరీర్యం చేస్తూ... సర్పంచ్‌లను రాష్ట్ర ప్రభుత్వం మనోవేదనకు గురి చేస్తోందని మాధారం గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధ్యాప నికిల్‌రెడ్డి పేర్కొన్నారు. సర్పంచ్‌లకు మనోవేదన కలిగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. గురువారం ఊర్కొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల పట్ల నిర్లక్ష్యపు ధోరణి వ్యవహరిస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని, ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకుండా సర్పంచ్‌లు గ్రామాలను అప్పులు చేసి అభివృద్ధి చేస్తూ అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. ఆత్మహత్యలు చేసుకున్న సర్పంచ్‌ల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం, స్థానిక బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు పరామర్శించకపోవడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. హరితహరం, పల్లె ప్రగతి పేరిట సర్పంచ్‌లను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేసి బిల్లులు చెల్లించకపోవడం దారుణమని, ఇటువంటి పరిస్థితి గతంలో ఏ ప్రభుత్వం కూడా లేదని ఆయన వాపోయారు. గ్రామాలాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తన వాటాను విడుదల చేస్తున్న...రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీయడంతో కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను గ్రామాలాభివృద్ధికి తరలించకుండా కాజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సర్పంచ్‌ల ఖాతాల నుంచి డ్రా చేసుకున్నటువంటి నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాధారం గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధ్యాప నికిల్‌రెడ్డి

డ్రా చేసిన నిధులే కాకుండా ఉన్న నిధులు కూడా ఫ్రిజింగ్ చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. సర్పంచ్‌ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రాబోవు రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కంఠం విజయుడు, శేరిబాబా, ఆది నారాయణ, సూరిగౌడ్ తదితరులు ఉన్నారు.

# కన్నుల పండువగా శ్రీతిరుమలనాథస్వామి కల్యాణ మహోత్సవం

- ఆలయ చైర్మన్ సాధు వెంకట్‌రెడ్డి
- కల్యాణంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు
- ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**రాజాపూర్, జనవరి 5 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని పెద్దరేల్లి గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలనాథస్వామి కళ్యాణ మహోత్సవం గురువారం కన్నుల పండువగా కొనసాగింది. ఆలయ ఛైర్మన్ సాధు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు స్వామివారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రశేఖర్, టిజిసిసి ఛైర్మన్ వాల్యా నాయక్, సంగీత నాటక అకాడమి మాజీ ఛైర్మన్ బాద్మి శివకుమార్, బాలానగర్ ఎంపిపి కమల, జడ్పీటిసి కళ్యాణి, లక్ష్మణ్ నాయక్, అరుణ్ తదితరులు హాజరయ్యారు. అలాగే శుక్రవారం రాత్రి రథోత్సవం తేరు, 7న శకటోత్సవం, బండ్లు తిరుగుట, 8న చక్రతీర్థము, దోపుకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సాధు వెంకట్‌రెడ్డి తెలిపారు. పెద్దరేవల్లి గ్రామ గుట్టపై వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయానికి ఎంతో చరిత్ర.. ప్రత్యేకత ఉందని ఆలయ కమిటి ఛైర్మన్ తెలిపారు. గత కొన్నేళ్లుగా తన ఆధ్వర్యంలో ఆలయాన్ని అభివృద్ధి పరచడమే కాకుండా దశల వారిగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో



శ్రీతిరుమలనాథ స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఇలాంటి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆయన వెల్లడించారు. మండల ప్రజలతోపాటు నియోజకవర్గ, జిల్లాప్రజలు, పెద్దరేవల్లిగ్రామంలో వెలిసిన శ్రీ తిరుమలనాథస్వామి విశిష్టతను తెలుసుకుని ఉత్సవాలలో పాల్గొని వైభవాన్ని తిలకించాల్సిందిగా సాధు వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# 22వ వార్డు సమస్యలు అధికారులకు పట్టవా?

- రెండేళ్లుగా విన్నవించుకుంటున్నా స్పందించని వైనం!
- రాజీవ్ చౌక్‌లో రోడ్డు పై బైఠాయించి నిరసనకు దిగిన అధికార పార్టీ కౌన్సిలర్..

**వనపర్తి క్రైమ్, జనవరి5 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని గత రెండేళ్లుగా అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్న ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన 22వ వార్డు కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్ గురువారం రాజీవ్ చౌక్ లోని రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ తాళ్ల చెరువు అలుగుపక్కనే సర్వే నెంబర్ 1014 మున్సిపల్ స్థలం ఉందని గతంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సామూహిక మరుగుదొడ్లను నిర్మించగా కొందరు వ్యక్తులు అట్టి మరుగుదొడ్లను తొలగించి ఆ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని బఫర్ జోన్ లో ఉన్న స్థలం చుట్టూ



రాజీవ్‌చౌక్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న 22వ వార్డు కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్




కౌన్సిల్ మీటింగ్‌లో మున్సిపల్ కమిషనర్, అధికారులకు 22వ వార్డు సమస్యలపై వినతిపత్రం అందిస్తున్న కౌన్సిలర్ (ఫైల్)

బౌండరీ (కంచె) ఏర్పాటు చేయాలని గతంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు, అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. పాన్‌గల్ రోడ్డులో చౌడేశ్వరి దేవాలయం ముందు రోడ్డును తొలగించి రోడ్డును ఆక్రమించి షెటర్ ప్లాట్లు గా వేసి అమ్మడానికి సిద్దమయ్యారని ప్రభుత్వ బాలికల జిల్లా పరిషత్ పాఠశాల పక్కనేగల బాల భవన్ ముందు కాలనీ రోడ్డు విస్తరణలో భాగంగా ఉన్న కరెంటు స్థంభాలను షిఫ్ట చేయవలసిందిగా నాలుగు నెలల నుండి అధికారులకు విన్నవించుకున్న ఆ సమస్య కూడా నేటికీ పరిష్కారం కావడంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 22వ వార్డులోని ఆయా కాలనీలో వీధి లైట్లు లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని విషసర్పాల కాటుకు గురయ్యే అవకాశం ఉన్నందున ఆయా కాలనీలో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని రెండు సంవత్సరాల నుండి అధికారులకు విన్నవించుకుంటున్న ఏ మాత్రం ఫలితం లేకుండాపోయిందని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ వార్డు అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేసే అధికారులపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తానని సత్యం సాగర్ మీడియాకు తెలిపారు

# ఓటర్ల లెక్క తేలింది..

- ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన ఈసీ
- 2023 జనవరి వరకు పరిగణలోకి..
- ఉమ్మడి జిల్లాలో 24.29లక్షల మంది ఓటర్లు
- పోలింగ్ కేంద్రాలు 3,055



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి5, ప్రభాతవార్త:** 2023 జనవరి వరకు ఓటర్ల తుది జాబితాను విడుదలైంది. ఈమేరకు గురువారం ఎలక్షన్ కమిషన్ ఓటర్ల జాబితాను విడుదల చేసింది. అయితే 2023 జనవరి వరకు ఓటర్ల నమోదుకు వచ్చిన దరఖాస్తులను దృష్టిలో ఉంచుకొని జాబితాను రూపొందించారు. ఓటే వజ్రాయుధం. దేశ భవిష్యత్తును మార్చే శక్తి కేవలం ఓటరుకు మాత్రమే ఉంటుంది. దేశాన్ని నడిపించేంది నాయకులు, ప్రజాప్రతినిధులైతే ..అలాంటి నాయకుడి భవితవ్యాన్ని నిర్ణయించేది కూడా ఓటరే. అలాంటి ఓటు హక్కు రాజ్యాంగం ప్రతి ఒక్క పౌరుడికి కల్పించింది. కుల, మత, వర్గ, లింగ బేధాలు లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కు కల్పించబడింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 24లక్షల29వేల634 మంది ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా మహబూబ్‌నగర్‌లో ఓటర్లు ఉండగా, రెండో స్థానంలో నాగర్‌కర్నూల్, చివరి స్థానంలో వనపర్తి జిల్లాలో ఉన్నారు. ఇదిలా ఉండగా మొత్తం పోలింగ్ కేంద్రాలు 3055 ఉన్నాయి. యువ ఓటర్ల సంఖ్య గతేడాది కంటే కూడా పెరిగింది. అధికారుల అవగాహన కల్పించడంతోపాటు యువతలో ఓటరుగా నమోదు చేసుకోవాలనే ఉత్సాహంతో లెక్క పెరిగినట్లు తెలుస్తున్నది. 18నుంచి 19ఏండ్ల మధ్యలో ఓటరుగా నమోదు చేసుకున్నవారు మహబూబ్‌నగర్‌లో 5323, నారాయణపేటలో కొత్తగా నమోదు చేసుకున్న యువ ఓటర్లు 5,487 ఉండగా, జోగుళాంబ గద్వాలలో 7588, వనపర్తిలో 4104, నాగర్‌కర్నూల్‌లో 4153ఉన్నారు. అక్షరాస్యతలో వెనుకబడిన జోగుళాంబ గద్వాల జిల్లాలో అత్యధి కంగా యువ ఓటర్లు నమోదు కావడం గమనార్హం.

| జిల్లా | మొత్తం ఓటర్లు | పురుషులు | మహిళలు | ఇతరులు |
|---|---|---|---|---|
| మహబూబ్‌నగర్ | 6,47,384 | 324373 | 323001 | 10 |
| నాగర్‌కర్నూల్ | 6,43,838 | 325039 | 318790 | 09 |
| వనపర్తి | 2,46,511 | 123830 | 122676 | 05 |
| జోగుళాంబ గద్వాల | 4,57,101 | 227201 | 229886 | 14 |
| నారాయణపేట | 4,34,800 | 215790 | 219009 | 01 |

**పోలింగ్ స్టేషన్ల వివరాలు**

| జిల్లా | పోలింగ్‌స్టేషన్లు |
|---|---|
| మహబూబ్‌నగర్ | 831 |
| నాగర్‌కర్నూల్ | 792 |
| వనపర్తి | 290 |
| జోగుళాంబ | 592 |
| నారాయణపేట | 550 |
| మొత్తం | 3055 |

## కేసీఆర్ కిట్టు పంపిణీ చేసిన మున్సిపల్ ఛైర్మన్

**పెబ్బేరు, జనవరి 5 ప్రభాతవార్త:** పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన మున్సిపల్ ఛైర్మెన్ ఎద్దుల కరుణ శ్రీసాయి పట్టణానికి చెందిన గర్భిణీ స్త్రీ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ డెలివరీ అయిన వారిని పలకరించి ఆరోగ్య క్షేమాలు చూసుకోవాలని అక్కడున్న వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే వారికి కేసీఆర్ కిట్టు అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, స్టాఫ్ నర్స ఊర్మిళ, ఏఎన్ఎమ్ వెంకటమ్మ, ఆశా కార్యకర్త జ్యోతి, కాంటీజెన్సీ వర్కర్ గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ గ్రామాల అభివృద్ధి దిశగా ఎమ్మెల్యే అబ్రహం కృషి

**అయిజ, జనవరి5 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే విఎం అబ్రహం కృషి చేస్తున్నారని ఎక్లాస్‌పురం గ్రామస్తులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎక్లాసుపురం, తిమ్మాపూర్, దేవబండ గ్రామాలకుసంబంధించి నూతన విద్యుత్ లైన్లు గ్రామస్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వేసిన విద్యుత్ లైన్లు సక్రమంగా పనిచేయకపోవడంతో ఈ సమస్యను ఎమ్మెల్యే అబ్రహం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వివరించడంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి నూతన విద్యుత్ లైన్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేసి విద్యుత్ సమస్యను తీర్చారని గ్రామస్తులు అన్నారు. అంతేకాకుండా గ్రామంలో ఉన్న ఏ చిన్న సమస్యనైనా ఎమ్మెల్యే దృష్టికి వెళితే వెంటనే పరిష్కరించడమే కాకుండా గ్రామాల అభివృద్ధి దిశగా పయనిస్తున్న ఏకైక ఎమ్మెల్యే అబ్రహం అని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు, బిఆంఎస్ నాయకులు నరసింహారెడ్డి, బోయ ఆంజనేయులు, కుతుబుద్దిన్, గడ్డం నరసింహారెడ్డి, నరసింహులు, వీరభద్రప్ప, మాజీ సర్పంచ్ తిమ్మప్ప, మల్లేష్‌గౌడ్, కురువ ఉత్తనూర్, కురువ నరసింహులు, పకీరన్న తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్లు



శిథిలావస్థకు చేరుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**అడ్డాకుల, జనవరి 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బలీద్‌పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 3,4 సంవత్సరాల నుండి శిథిలావస్థకు చేరడంతో ఆశ వర్కర్లు గ్రామపంచాయితీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా విలయతాండవం చేస్తున్న సమయంలో కూడా ఆశవర్కర్లు ఆరోగ్య కిట్లు, టాబ్లెట్లు, పరికరాలు, ప్రాథమిక టెస్టుల కిట్లు, గ్రామ పంచాయితీలో సామాగ్రిని భద్రపరుచుకున్నారు. సొంత బిల్డింగ్ లేకపోవడంతో గ్రామపంచాయితీ సిబ్బందికి ఇటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశవర్కర్లకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇంతవరకు శిథిలావస్థలో ఉన్న భవనాన్ని ఆరు నెలల కిందట అడ్డాకుల ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించి నూతన భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు నెరవేరలేనిఆశవర్కర్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించి ఆశ వర్కర్స్‌కు ప్రజలకు ఇబ్బందులు ఎదురవకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**ఇచ్చిన హామీని నెరవేర్చాలి : కురుమూర్తి యాదవ్**

అడ్డాకుల బీజేపీ మోర్చ ప్రధాన కార్యదర్శి (9వ వార్డు మెంబర్) కురుమూర్తి యాదవ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటె ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గ్రామంలో పలు సమస్యలు డ్రైనేజీలు, రోడ్డు పై ఉన్న స్థంభాలు తొలగిస్తామని, యాదవ్ కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని ప్రజా ప్రతినిధులు భూమిపూజ చేసిమూడేళ్ల గడుస్తున్న ఇంతవరకు ప్రారంభించలేదని ఆరోపించారు.

## అంగన్‌వాడీ టీచర్స్‌కి టీఎల్‌ఎమ్ తయారీ ట్రైనింగ్ క్లాస్



**వనపర్తి టౌన్, జనవరి 5 ప్రభాతవార్త:** రూరల్ డెవల్‌ప్మెంట్ సొసైటీ వనపర్తి ఇండియా లిటరసీ ప్రాజెక్టు వారి సహకారంతో 66 గ్రామాలలో 113 పాఠశాలలు, 115 అంగన్వాడీ కేంద్రాలు, 59 విలేజ్ లర్నింగ్ సెంటర్స్ లో కెరీర్ గైడెన్స్, లైఫ్ స్కిల్స్, ఎంహెచ్ఎం, గూగుల్ ఎర్త్, సైన్స్ కిట్స్, అంగన్వాడీ కేంద్రాల టీచర్స్‌కి వేస్ట్ మెటీరియల్‌తో టీఎల్ఎమ్ తయారీపై ట్రైనింగ్ క్లాస్‌లు నిర్వహించడం, చదువులో వెనకబడిన విద్యార్థుల కోసం వాలం టీర్స్‌లను ఏర్పాటు చేసి విద్యార్థులు చదువులో బాగా పురోగతి సాధించేలా ఇలాంటి మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమాలను పర్యవేక్షించడానికి ఐఎల్‌పీ ప్రతినిధి రవిమణి, సందర్శిం చడం జరిగింది.